# Visit of External Affairs Minister to Maldives and Sri Lanka (January 18-20, 2023)

January 17, 2023

---

# మాల్దీవులు మరియు శ్రీలంకలో విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన (జనవరి 18-20, 2023)

జనవరి 17, 2023

1. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2023 జనవరి 18-20 తేదీల్లో మాల్దీవులు మరియు శ్రీలంకలో అధికారికంగా పర్యటిస్తారు.

2. మాల్దీవుల పర్యటన సందర్భంగా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ ఇబ్రహీం మొహమద్ సొలిహ్‌తో ఈఏఎం భేటీ అవుతారు. అలాగే విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ అబ్దుల్లా షాహిద్‌తో చర్చలు జరుపుతారు. ఈఏఎం పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక అభివృద్ధి సహకారం సంబంధ ఒప్పందాలపై సంతకాలు చేయడంతో పాటు, భారత్ తోడ్పాటు అందిస్తున్న పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన/ప్రారంభోత్సవం/ఆవిష్కరణ మరియు అందజేత కార్యక్రమాలు ఉంటాయి. మాల్దీవుల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు తోడ్పడనున్నాయి.

3. ఈఏఎం శ్రీలంక పర్యటన 2021 జనవరి మరియు 2022 మార్చిలో జరిపిన పర్యటనలకు కొనసాగింపుగా ఉండనుంది. భారత్‌కు శ్రీలంక సన్నిహిత మరియు పొరుగు దేశమైన నేపథ్యంలో శ్రీలంక ప్రజలకు అన్ని సమయాల్లోనూ భారత్ తోడుగా నిలుస్తోంది. ఈ పర్యటన సందర్భంగా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ రణిల్ విక్రమసింఘె, ప్రధాని గౌరవనీయ శ్రీ దినేష్ గుణవర్ధనతో ఈఏఎం భేటీ అవుతారు. అలాగే భారత్-శ్రీలంక సన్నిహిత భాగస్వామ్యానికి సంబంధించిన అన్ని అంశాలపైనా, అలాగే వివిధ విభాగాల్లో సహకారాన్ని పటిష్టం చేసుకోవడంపైనా విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ ఎం.యూ.ఎం. అలీ సబ్రీతో చర్చిస్తారు.

4. హిందూ మహాసముద్ర ప్రాంతంలోభారత్‌కు కీలకమైన తీరప్రాంత పొరుగు దేశాలుగా మాల్దీవులు మరియు శ్రీలంక ఉన్నాయి. సాగర్ (ఎస్ఏజీఏఆర్ - సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్) మరియు 'పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యం' అనే ప్రధాన మంత్రి విజన్‌లలో రెండు దేశాలకూ ప్రత్యేక

స్థానం ఉంది. మాల్దీవులు మరియు శ్రీలంకతో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలకు భారత్ ఇచ్చే ప్రాధాన్యతకు ఈఏఎం పర్యటనలు నిదర్శనంగా ఉండనున్నాయి.

**న్యూఢిల్లీ**

**జనవరి 17, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.